ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్

సుధా బ్యాంక్ ద్వారా భవన నిర్మాణాలకు రుణాలు

● బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్

బొడ్రాయిబజార్, మార్చి 10 : సుధా బ్యాంక్ ద్వారా భవన నిర్మాణాలకు రుణాలు అందజేయనున్నట్లు బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, ఎండీ పెద్దిరెడ్డి గణేశ్ తెలిపారు. ఆదివారం స్థానిక బాలాజీ గ్రాండ్ హోటల్‌లో సూర్యాపేట పట్టణ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. సుధా బ్యాంక్‌లో భవన నిర్మాణాలకు 12 శాతం వడ్డీతో ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా రుణాలు అందజేయనున్నట్లు చెప్పారు. జాతీయ బ్యాంకుల్లో ఆర్‌బీఐ రెపో రేట్లు పెంచిన ప్రతిసారి వడ్డీ రేట్లు పెరుగుతాయని కానీ తమ బ్యాంక్‌లో రుణం తీసుకున్నప్పటి వడ్డీ రేటు మాత్రమే అమల్లో ఉంటుందని తెలిపారు. అవకాశాన్ని భవన నిర్మాణదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వరిపల్లి శంకర్, ధర్మారావు, అప్పం శ్రీనివాస్‌రావు, తోట శ్యాంప్రసాద్, బొలిశెట్టి మధు, పెద్దిరెడ్డి రాజా, చల్లా లక్ష్మీ ప్రసాద్,

నూకల వెంకట్‌రెడ్డి, ఫారూక్, మీలా వంశీ పాల్గొన్నారు.

నేడు ఫణిగిరికి మంత్రులు ఉత్తమ్, జూపల్లి రాక

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల నాయకుడు నరసింహారెడ్డి

నాగారం, మార్చి 10 : మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఫనిగిరికి సోమవారం రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మందుల సామేల్, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ రానున్నట్లు కాంగ్రెస్ మండల నాయకుడు పానుగంటి నరసింహారెడ్డి ఆదివారం తెలిపారు. ఆదివారం బౌద్ధ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బౌద్ధ క్షేత్రంలో తాత్కాలికంగా నిర్మించిన మ్యూజియంను మంత్రులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాతి వీరమల్లు, గట్టు లక్ష్మీనరసింహరావు, రామ్‌రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న మై హోమ్ ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రావు

మై హోమ్ సిమెంట్స్ పరిశ్రమకు పలు అవార్డులు

మేళ్లచెర్వు, మార్చి 10 : స్థానిక మైహోమ్ సిమెంట్స్ లైమ్ స్టోన్ మైన్స్ పలు విభాగాల్లో బహుమతులు సాధించింది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన మైన్స్ ఎన్విరాన్‌మెంట్ వేడుకలో ముఖ్య అతిథి సీ,ఎస్.శర్మ చేతుల మీదుగా ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రావు అవార్డులు అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణ విభాగంలో మేళ్లచెర్వు మైన్స్‌కు ద్వితీయ బహుమతి, ఖనిజ సంరక్షణ విభాగంలో చౌటపల్లి మైన్స్‌కు ప్రథమ బహుమతి, అడవుల పెంపకం, సంరక్షణ విభాగంలో వేపలమాధవరం మైన్స్‌కు మూడో బహుమతి దక్కినట్లు పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు.

పెంచికల్‌దిన్నెలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ నర్సయ్య

పెంచికల్ దిన్నెలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నేరేడుచర్ల, మార్చి 10 : మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం జడ్పీటీసీ నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకట్‌రెడ్డి, నాయకులు కట్టా రామారావు, వీరమాచినేని కృష్ణయ్య, చలసాని శ్రీనివాస్, కొణిజేటి జ్యోతిబాబు, బార్గవ్ సైదులు, రామకృష్ణ, నాగరాజు, హరిబాబు, కృష్ణయ్య, శ్రీను, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327966

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-AI

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: బర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | భువనగిరి : 9182777630

మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

● బీసీ సంక్షేమ సంఘం నాయకులు

బొడ్రాయిబజార్, మార్చి 10 : యావత్ భారత దేశ మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తి దాయకమని జిల్లా లీగ లైజ్ డిఫెన్స్ కౌన్సిల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణపిళ్లై అన్నారు. సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల చదువు కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టిపల్లి మల్లేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కంచుకొమ్ముల వెంకట్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్ రావు, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణగౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్‌నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి స్ఫూర్తితో ఉద్యమించాలి : మల్లు లక్ష్మి

సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. స్థానిక 7వ వార్డులో నిర్వహించిన సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి వెంకటయ్య, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, గిరిజన సంఘం నాయకుడు పాండునాయక్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలంలోని తొండ గ్రామంలో గ్రామ అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు, ప్రముఖ కవి మహేశ్ మాట్లాడుతూ.. విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యపుడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకన్న, ఎల్లయ్య, భాస్కర్, లక్ష్మయ్య, కృష్ణయ్య, ప్రవీణ్, సైదులు, ముత్తయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : సావిత్రిబాయి పూలే వర్ధంతిని తుంగతుర్తిలో గోపగాని రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని కవితారాములుగౌడ్, గోపగాని రమేశ్, మల్లెపాక వెంకన్న, పులుసు వెంకట నారాయణ పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నేరేడుచర్ల : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి : తొండ గ్రామంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహిస్తున్న అభ్యుదయ కమిటీ సభ్యులు

తుంగతుర్తి : సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

డాక్టరేట్ పొందిన చాంప్లాను సన్మానిస్తున్న అధ్యాపకులు

పెన్‌పహాడ్ వాసికి ఓయూ డాక్టరేట్

బొడ్రాయిబజార్, మార్చి 10 : జిల్లాలోని పెన్‌పహాడ్ మండలం చినగారకుంట తండాకు చెందిన బానోతు చాంప్లా లైబ్రరీ సైన్స్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అందుకున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ సీహెచ్.రవికుమార్ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ లైబ్రరీలో సేకరణ-అభివృద్ధి అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు ఓయూ డాక్టరేట్ లభించింది.

అనారోగ్యంతో సీనియర్ అసిస్టెంట్ మృతి

తుంగతుర్తి, మార్చి 10 : మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ (57) అనారోగ్యంతో మరణించారు. అనారోగ్యానికి గురి కావడంతో కొంతకాలంగా ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతిచెందారు. విజయ్‌కుమార్‌కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల ఎంపీపీ గుండగాని కవితారాములు గౌడ్, ఎంపీడీఓ శేషుకుమార్, ఎంపీఓ భీమ్ సింగ్‌నాయక్, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిలో అభివాదం చేస్తున్న నాయకులు

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

తుంగతుర్తి, మార్చి 10 : బంజారాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో సంత్ సేవాలాల్ 285వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాణి శ్రీకాంత్ మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని బంజారాల అభివృద్ధి కోసం అంకితం చేసినట్లు తెలిపారు. కృషి చేశాడన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ గిరిజనులు ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణిస్తూ తమకు తోచిన విధంగా పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గంలో బంజారాల సమస్యలను పరిష్కరించేందుకు ఆరాధ్య ఫౌండేషన్ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేశ్ మహారాజ్, సోమ్‌లాల్, నాయకులు రామ్ నర్సయ్య, ఫౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు జయపాల్, ఆచార్య అంబటి రాములు, హేమ్లానాయక్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నూతనకల్ : తమకు చదువు చెప్పిన గురువులతో పూర్వ విద్యార్థులు

పెన్‌పహాడ్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పెన్‌పహాడ్, మార్చి 10 : మండలంలోని అనంతారం జడ్పీహెచ్ఎస్ 2002-03 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి శాలువాలు, మెమోంటలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పూర్ణాచారి, భిక్షం, నర్సరాజు, నారాయణ, మామిడి అంజయ్య, దంతాల శ్రీనివాస్, షరీఫ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల 2001-2002 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 22 సంవత్సరాల తర్వాత కలిసిన వారంతా జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బైరెడ్డి వెంకట్‌రెడ్డి, పెద్దింటి ప్రజెంట్, తీగల శ్రీలత, బద్దం సరిత, మహిపాల్‌రెడ్డి, సంతోష్, నాగరాజు, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్యాంబాబు, మాంజిత, యాదగిరి, ఉపేందర్, మల్లేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

● రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ

గరిడేపల్లిలో మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

నడిగూడెం, మార్చి 10 : ఎండిన వరి పంట పొలాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వేణుగోపాలపురంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలో వందల ఎకారల్లో పంట ఎండిపోయిందన్నారు. ప్రభుత్వం ఎకరానికి రూ.20 వేల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రేఖ తిరుపయ్య, సంపత్, పిచ్చయ్య, సోమలింగం, సక్కుబాయి పాల్గొన్నారు.

గరిడేపల్లి : పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తమకు ఉన్న నీటి వనరులను ఆసరాగా చేసుకుని యాసంగి పంటగా వరిని సాగు చేశారని, పంట చివరి దశలో బోర్లు, బావుల్లో నీరు అడుగంటడంతో పంట ఎండిపోయినట్లు తెలిపారు. దాంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కావున ప్రభుత్వం ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం అందించి అండగా నిలువాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు టి.సుధాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, అప్పయ్య, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

సభకు అభివాదం చేస్తున్న బహుజన మహాసభ నాయకులు

రాజ్యాధికారం కోసం పోరాడాలి

● బహుజన మహాసభ నాయకులు

బొడ్రాయిబజార్, మార్చి 10 : మారోజు వీరన్న ఆలోచన విధానంతో దళిత బహుజనులను ఐక్యం చేస్తూ బహుజన శ్రామికవర్గ దృక్పథంతో రాజ్యాధికారం కోసం పోరాడాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బహుజన పొలిటికల్ సెంటర్ కో-ఆర్డినేటర్ సాధు మాల్యాద్రి, బహుజన పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ దండి వెంకట్, బీసీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వతాలు, గూడూరు సీతామహాలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన బహుజన మహాసభ రాష్ట్ర ప్రథమ మహాసభలో వారు మాట్లాడారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడిగా ఎర్ర జాన్సన్‌మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా బత్తుల వెంకన్న, కార్యదర్శిగా బూడిదె మల్లేశ్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు.

ఆర్థిక సాయం

మునగాల, మార్చి 10 : రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు విశ్రాంత కర్నల్, సమాఖ్య అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ రూ.26 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నెల 28న మోతె మండలంలో జరిగిన బస్సు ప్రమాదంలో మండలంలోని విజయరాఘవాపురం, రేపాల గ్రామాలకు చెందిన కూలీలు ఆరుగురు మృతిచెందగా పలువురు క్షతగాత్రులు అయినట్లు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని విజయరాఘవాపురం గ్రామంలో గల గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య కార్యాలయం నందు బాధిత కుటుంబీకులకు ఆర్థిక సాయం అందజేసినట్లు చెప్పారు. ప్రభుత్వం బాధితులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, చికిత్స పొందుతున్న వారికి ఉచితంగా మెరుగైన చికిత్స అందించాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు గుండు నర్సయ్య పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ

నూతనకల్, మార్చి 10 : వీధి వ్యాపారులకు దాతలు ముందుకు వచ్చి సాయం చేయడం అభినందనీయమని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రోడ్డు పక్కన కూరగాయలు, చేపలు అమ్ముకునే వారికి గొడుగులు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ నాగులమీరా, కార్యదర్శి ఏలేటి నారాయణరెడ్డి, కో ఆర్డినేటర్ సాబాది వెంకట్‌రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, నాగం సుధీర్‌రెడ్డి, చురకంటి చంద్రారెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'కనీస వేతనాల జీఓను అమలు చేయాలి'

గరిడేపల్లి, మార్చి 10 : రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కోనాయిగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి రాగానే మొండి చెయ్యి చూపుతుందన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, కమిటీ సభ్యులు యాకూబ్, సైదులు, ముత్యాలు, ప్రకాశ్ పాల్గొన్నారు.

సూర్య దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సూర్య దేవాలయంలో మహా సౌరహోమం

అర్వపల్లి, మార్చి 10 : మండలంలోని తిమ్మాపురంలో గల అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయ సమేత సూర్యనారాయణస్వామికి అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం యజ్ఞశాలలో మహా సౌరహోమం చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు

శివరాత్రి ఉత్సవాలు పరిపూర్ణం

బొడ్రాయిబజార్, మార్చి 10 : జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలు ఆదివారం పూర్ణాహుతి, భక్తులకు అన్నదానం, స్వామి వారి శోభాయాత్రతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎం.పి.లక్ష్మణరావు, ప్రధాన అర్చకుడు వలివేటి వీరభద్రశర్మ, సహాయ అర్చకులు సాగరశర్మ, సునీల్‌శర్మ, రాచకొండ దేవయ్య, సిబ్బంది సతీశ్ పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో ఘనంగా రథోత్సవం

సూర్యాపేట రూరల్, మార్చి 10 : మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో ఆదివారం తెల్లవారుజామున రథోత్సవం కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. మహాదేవనామేశ్వర స్వామి దేవాలయం నుంచి ఎరకేశ్వరస్వామి దేవాలయం వరకు గ్రామ వీధుల్లో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగించారు. రథోత్సవంలో మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కొట్ల సైదులుగౌడ్, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు